


సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 30 ఎడిటర్ : పాలగోని రాజేష్ మంగళవారం 22 ఏప్రిల్ -2025 పేజీలు : 8 వెల : 4-00


# ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ

## పెట్టుబడులకు సీఎం రేవంత్ పిలుపు

జపాన్‌లోని ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం పర్యటన

జపాన్ కంపెనీలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన సీఎం.

ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు.

ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్ జోన్, మూసీ అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టుల ప్రస్తావన.

6



తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎక్స్‌పోలోని భారత పెవిలియన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

ఒసాకా ఎక్స్‌పో వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను వివరించారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన ప్రభుత్వం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను ఉత్పత్తి కేంద్రంగా మార్చుకోండి" అంటూ జపాన్ కంపెనీలను సీఎం సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ, జపాన్ మధ్య చారిత్రక స్నేహ బంధాన్ని బలమైన భాగస్వామ్యంగా మార్చుకుందామని, నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తుకు బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.

## మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి

మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు



6

## శంకర్ విలాస్ బ్రిడ్జి ఆధునీకరణ

-స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం

-చెక్కులు అందచేసిన కేంద్రమంత్రి పెమ్మసాని



6

## అంబేడ్కర్ అందరివాడు...

-కొందరికే పరిమితం చేయడం తగదు

-కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



కరీంనగర్,ఏప్రిల్21 : అంబేడ్కర్ అందరివాడని, ఆయనను కేవలం దళితులకు చెందిన నేతగా చూడరాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్‌లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు.

6

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

### -ఉట్నూరు కేసు కొట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్21 : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కం÷-లపైంట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీ-ఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు ఈరోజు (సోమవారం) తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీ-ఆర్‌పై



నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

## పోప్ ఫ్రాన్సిస్ మృతి దిగ్భ్రాంతిని కలిగించింది: - పవన్ కల్యాణ్

పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో శ్వాసకోశ సమస్యతో ఆసుపత్రిలో చేరిన ఆయన, ఈస్టర్ సందర్భంగా చివరి సందేశం ఇచ్చారు. వాటికన్ సిటీలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు.ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది క్రైస్తవులకు ఆదర్శంగా నిలిచిన పోప్ ఫ్రాన్సిస్ మృతి తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గదర్శకత్వం, కరుణ, మానవత్వం అందరికీ ఆదర్శమని, ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ప్రపంచ క్రైస్తవ సమాజానికి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు.



## ఏఐతో భారీ నిరుద్యోగం తప్పదు: -గేట్స్, ఒబామా



## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

రోమన్ క్యాథలిక్ చర్చి అధిపతి, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది గౌరవించే క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7:35 గంటలకు వాటికన్‌లోని తన నివాసమైన కాసా శాంటా మార్టాలో ఆయన తుది శ్వాస విడిచినట్లు వాటికన్ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి.గత కొంతకాలంగా పోప్ ఫ్రాన్సిస్ శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యుమోనియా, కిడ్నీ సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ కారణంగా ఫిబ్రవరిలో ఆసుపత్రిలో చేరి 38 రోజుల పాటు చికిత్స పొంది, గత నెలలోనే డిశ్చార్జ్ అయ్యారు. అర్జెంటీనాలో జన్మించిన ఆయన, దక్షిణ అమెరికా నుంచి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ప్రజల పోప్‌గా పేరుగాంచిన ఆయన, సామాజిక అంశాలపై తన గళం వినిపించేవారు.ఆశ్చర్యకరంగా, మరణించడానికి కొన్ని గంటల ముందు ఈస్టర్ పర్వదినాన సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో వేలాది మంది భక్తులకు ఆయన సందేశం ఇచ్చారు. అనారోగ్యం తర్వాత అంతమంది ప్రజల మధ్యకు రావడం అదే తొలిసారి. ఆయన మృతితో ప్రపంచవ్యాప్తంగా కేథలిక్ సమాజం విషాదంలో మునిగిపోయింది. కార్డినల్ ఫారెల్ ఆయన మృతిని ప్రకటిస్తూ, పోప్ ఫ్రాన్సిస్ జీవితం ప్రభువుకు, చర్చికి సేవ చేయడానికే అంకితమైందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే రంగారెడ్డికి పదవులే ముఖ్యమా?

**-కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్-ఫార్మాసిటీ రద్దు పై ఎన్నికల్లో మాటేమైంది?**

**-ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే -రైతుల పక్షాన నిలబడలేని ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్**

**సర్వే నిలిపివేయాలని, కోర్టులో స్టే వున్న భూములను స్వాధీనం చేసుకోవద్దు**

యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 21):. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఫార్మసిటీ రద్దు చేస్తామని , వాగ్దానం ఏమైందని కిసాన్ మోర్చ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరిపల్లి అంజయ్య యాదవ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అధికారం రాకముందు ఫార్మాసిటీ రద్దు చేస్తామని, అధికారం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే రంగారెడ్డి మంత్రి పదవి కోసం, ఢిల్లీ తిరుగుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఫార్మా రైతులకు అండగా ఉంటానని అబద్ధాలు చెప్పి ఓట్లు వేయించుకొని భారీ మెజార్టీతో గెలిచాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్మ రైతులపై పోలీసు బలగాలతో సర్వే నిర్వహించి, ఫెన్సింగ్ వేస్తుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, మంత్రి పదవి కోసం పాకులాడడం ఎంతవరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే అబద్ధాల పార్టీ అని అన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే ఫార్మా రైతులను పరామర్శించకపోవడం దారుణం అన్నారు. ఫార్మా రైతుల ఉసురు ఎమ్మెల్యే రంగారెడ్డికి వెంటనే తగులుతున్నారు. ఇప్పటికైనా ఫార్మా రైతులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. సుమారు 16 నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆయన నిప్పులు చెరిగారు. ఎకరాకు 121 గజం ఇంటి స్థలం ఫార్మా రైతులకు పరిహారం ఇచ్చేవరకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో బిజెపి పార్టీ కార్యాచరణ ఉంటుందని పిలుపునిచ్చారు. 2013 వ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వే



ఆపాలని, కంచ వేయొద్దని ఎమ్మెల్యేని కోరారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, మాజీ సర్పంచ్ రాయి కంటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో చేర్పించండి

**-ఉపాధ్యాయురాలు విమల పిలుపు**

**-అనుభవజ్ఞు లైన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన**

**-6 నుండి 10 వరకు ఇంగ్లీష్ మీడియం**

**-ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్య**

**యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పి రాటి అంజయ్య**

యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 21):. మండల పరిధిలో మంతన్ గౌరెల్లి గ్రామంలో మాల్ ఉపాధ్యాయురాలు ఎన్ విమల ఆధ్వర్యంలో 2025-26 సం. విద్యా సంవత్సరానికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ బడిలోని మీ పిల్లలని చేర్పించాలని విద్యార్థి తల్లిదండ్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. బడిబాట కరపత్రాలు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ప్రవేట్ పాఠశాలకు వెళు న్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, ప్రభుత్వ బడిలోనే చదివించాలని సూచించారు. అనుభవాగ్నులైన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన ఉంటుందని అవగాహన కల్పించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉంటుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన విద్య ఉంటుందన్నారు. పాఠ్యపుస్తకాలు, ఉచితంగా రెండు జతల బట్టలు పంపిణీ, విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం వసతి కల్పించామన్నారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుందని తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలలో నర్సరీ ఫీజు సుమారు 20 వేలు , పదవ తరగతి వరకు లక్షలలో ఫీజులు చెల్లించడం అవసరమా అని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే



వసతులు ప్రభుత్వ బడిలోనే చదవాలని సూచించారు. ప్రభుత్వ బడిలోని చేర్పిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# నీటి శుద్ధి యంత్రం బహుకరణ

**-విద్యతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో అవసరం కేశంపేట్ సీఐ నరహరి..**

**- నిర్దవెల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు శుద్ధి చేసిన త్రాగునీరు.**



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 21): విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం ఆలోచన రావడం ఎంతో గొప్ప విషయమని కేశంపేట్ సిఐ నరహరి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలోని నిడుద వెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్న ఉద్దేశంతో నీటి శుద్ధి యంత్రాన్ని బహుకరణ చేయడం అభినందనీయమని కేశంపేట సీఐ నరహరి అన్నారు. జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ కు చెందిన చలసాని ప్రతీక, చలసాని హన్సిక తమ పాకెట్ మనీతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని సోమవారం సిఐ ప్రారంభించినారు. వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులను వృధా ఖర్చు చేయకుండా తమ కిడ్డీ బ్యాంకులో దాచిపెట్టుకొని సామాజిక సేవ దృక్పథంతో రూ.50వేలు విలువగల నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం అభినందించదగ్గ విషయమన్నారు. బీటెక్ చదువుతున్న అమ్మాయిలకు వచ్చిన ఒక మంచి ఆలోచన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవ గుణాన్ని అలవర్చుకొని అవసరమైన వారికి అండగా నిలిచి ఆర్థిక, సామాజిక సేవ చేస్తే సమాజంలోని సమాజంలో ఎన్నో సమస్యలు తొలగిపోతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల నిర్దవెల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ కోడిగంటి నాగరాజు, పూర్వ విద్యార్థి మధుసూదన్ రెడ్డి, విజయ్, టీచర్లు కరుణాకర్ గౌడ్, కృష్ణారెడ్డి, లత, భూదేవి, గంగమ్మ, సుమలత, అరుణ, గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీశైలం, దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, మాజీ ఉపసర్పంచ్ లు ఖాజాపాషా, పల్లాటి కృష్ణయ్య, సిల్వేరు మల్లయ్య, మాజీ ఎంపీటీసీ పల్లాటి సురేందర్, రాజేందర్, ఫిరోజ్, రామకృష్ణ, బడక మల్లయ్య,



యూసుఫ్, మద్దెల శేఖర్, సకల జంగయ్య, కొత్తఇంటి మల్లేష్, తోట చెన్నయ్య, తోట వెంకటేష్, ఆకుల శ్రీశైలం, మున్నూరు శీను, మద్ది శ్రీశైలం, బోడ మల్లేష్, కాటిక మహేష్, ఫైజన్ ఖాన్, సిలివేరు చంద్రయ్య, మోహిజ్ ఖాన్, కసబ్ వంశి, గుండె ముని తరుణ్, దిద్దెల ప్రవీణ్, దిద్దెల బాలస్వామి, రహీం, కసబ్ అనిత , కుమ్మరి సరస్వతి, కసబ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం

**- శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదానం**

అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన, దాస క్రిష్ణయ్య

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 21): అన్నం పరబ్రహ్మం,అన్నదానం మహాదానమని దాస కృష్ణయ్య అన్నారు.షాద్ నగర్ కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి వారు మాట్లాడుతూ.. అన్నం పరబ్రహ్మం, అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ప్రతి సోమవారం శివమారుతి గీత అయ్యప్ప మందిరం లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు నాగిళ్ల కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ అన్నదాన కార్యక్రమాన్ని అందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్పవృక్ష ఫౌండేషన్ నిర్వాహకులు నాగిళ్ళ కుమార్,మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్,జి. మల్లికార్జున్, ఆర్ ఎన్ రాజు, శ్రీధర్, శ్రీనాథ్ ,పాండు,దేవదాస్, సుమంత్,మల్లేష్,క్రాంతి కుమార్, దేవస్థానం మేనేజర్ రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు

# కొందుర్గ్ మండల కేంద్రంలో గ్రంథాలయం భవనంకు శంకుస్థాపన

**విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 21): గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జనకు నిలయాలు, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము అని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొందుర్గ్ మండల కేంద్రంలో 1.20 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించే శాఖా గ్రంథాలయం భవన కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..నిత్యం గ్రంథాలయానికి వెళ్లడం ద్వారా గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరిగే అన్ని రకాలు విశేషాలు అవగతమవుతాయన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని పెద్ద గ్రామాల్లో గ్రంథాలయాలు మంజూరు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్, మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, అంజిరెడ్డి, మండల ముఖ్యనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**-జిల్లేడు చౌదరి కూడా మండల మహాసభలో బుద్ధుల జంగయ్య డిమాండ్**

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 21): ఎర్రటి ఎండలో పనులు చేస్తుంటే ప్రభుత్వానికి అధికారులకు కనికరం లేకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని బుద్దుల జంగయ్య అన్నారు.జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రం ఆర్య సమాజ్ ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లేడు చౌదరిగుడా మండల మహాసభ వి. భీమయ్య అధ్యక్షతన జరిగిన మహాసభ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిబుద్ధుల జంగయ్య మాట్లాడుతూ.. నెల 15 రోజులుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు కానీ ఇంతవరకు వారికి పెసిప్పులు ఇవ్వలేదు కూలీ డబ్బులు రాలేదని వాళ్ళు ఏం తిని పనిచేస్తారో ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అడిగారు ఎర్రటి ఎండలో పనులు చేస్తుంటే ప్రభుత్వానికి అధికారులకు కనికరం లేకుండా వ్యవహరించడం సరైనది కాదు అని ఆయన మండిపడ్డారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షలాది రూపాయలు వేతనాలు వస్తున్నాయి అట్టడుగు పేదలైనకూలీలు ఓట్లు వేసినందుకు మీరు ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలిగారు మీరు జీతాలు తీసుకుంటున్నారు.కానీ ఓట్లేసిన కూలీలనే మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా 100 కోట్ల మంది ఉపాధి కూలీలకు రెండు లక్షల 86 వేల కోట్లు అవసరం ఉంటే ఉట్టి 86 వేల కోట్లు మాత్రం కేటాయించి చేతులు దులుపుకుంది నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు .పనుల దగ్గర కనీస వసతులైన మంచి నీళ్లు నీడ కోసం టెంటు వైద్య కిట్టు పారా గడ్డపార గంపలు లాంటివి ఎలాంటివి ఏర్పాటు చేయకుండా ఉపాధి కూలీలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు అని దుయ్యబట్టారు ఉపాధి కూలీలకు 200 వందల రోజులు పనులు కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా 700 వందల రూపాయలు కూలివ్వాలి రవాణా సౌకర్యం కల్పించాలని అలాగే 8 వారాలుగా పెండింగ్లో ఉన్న బిల్స్ అన్ని విడుదల చేసి వెంటనే వారి అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా నాయకులు జిల్లెల వెంకటేష్ మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలల నుంచి జీతాలు రావడం లేదని సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వేతనాలు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని టిఎడిఎ ఇవ్వాలి ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులుగా వి భీమయ్య అధ్యక్షులుగా కే లింగం ఉపాధ్యక్షులుగా కే రామచెంద్రి యాదమ్మ కార్యదర్శిగా ఎం కృష్ణ సహాయ కార్యదర్శిగా కృష్ణయ్య సురేష్ కోశాధికారిగా పి బాలు కమిటీ సభ్యులుగా మరో ఏడు మందిని ఎన్నుకున్నారు. మహాసభ అనంతరం సమస్యలపై ఎంపీడీవో గారికి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంపీడీవో మాట్లాడుతూ.. మీరిచ్చిన డిమాండ్లన్నీ కూడా ఉపాధి హామీ పీడీకి రాసి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాల్ రాజ్ జంగయ్య నర్సమ్మ సునీత గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేశం పాపయ్య వివిధ గ్రామాల ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి కి 68 ఫిర్యాదులు

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనములోని సమవేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో శాఖలవారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర



పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజునిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (68) ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధితఅధికారులకు



సూచించారు. రెవెన్యూ శాఖ %-%27, ఇతర శాఖలకు %-%41, మొత్తం (68) దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21 భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ



భూభారతి(భూమి హక్కుల చట్టం -2025 ) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమయంలో భూముల సమస్యలుపరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు.

ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములువివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టంద్వారా 90 శాతం రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో

ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన



మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వరం తహాశీల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం

## - తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

## -రైతుకు అండగా ఉండేందుకు భూభారతి చట్టం తీసుకువచ్చాం..

జహీరాబాద్ సూర్య న్యూస్ ఏప్రిల్ 21 ఎస్.వి.కన్వెన్షన్ లో జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి.వల్లూరు. క్రాంతి ,అడిషనల్ కలెక్టర్ మాధూరి, అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు.ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం %-% విధి విధానాలు వివరించారు.ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం,భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని,భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.భూభారతి చట్టంలో రెవెన్యూ



యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియమిస్తామని తెలిపారు.రైతు భూముల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి జహీరాబాద్ నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో పి.రాంరెడ్డి,సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

పి.నర్సింహారెడ్డి,జహీరాబాద్ మండల ఎమ్మార్వో,ఎం.పి.డివో,డివిజన్ అగ్రికల్చర్ అధికారి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఎ సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ జగన్మోహన్,మాజీ యం.పి.టి.సి నాగి శెట్టి,జుబేర్ పటేల్,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,బి.మల్లికార్జున్, యం.పి.టి.సిలు,మాజీ సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు , వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు






# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా వివిధ పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనఖీ

## -రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్.

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21
రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ సోమవారం ఇబ్రహీంపట్నం స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# మహీంద్రాలో రాబోయే ఎన్నికల్లో సిఐటియును గెలిపించండి...

**-మంచి వేతన ఒప్పందం, ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారానికి సిఐటియును బలపరచండి...**

**-మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...**

**-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు,మహీంద్రా%డ%మహీంద్రా యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు**






జహీరాబాద్ సూర్య న్యూస్ ఏప్రిల్ 21
మహింద్ర%డ%మహీంద్రా లో రాబోయే ఎన్నికల్లో సిఐటియు ను చుక్క గుర్తుపై ఓటు వేసి పెద్ద మెజారిటీతో కార్మిక సమస్యల పరిష్కారానికి మంచి వేతన ఒప్పందం కోసం మంచి భవిష్యత్తు కోసం సిఐటియును గెలిపించాలని నిరంతరం పోరాడుతున్న సంఘాన్ని కార్మికులు ఆదరించాలని, కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు కువ్యతిరేకంగా మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని %జ×ఖ% రాష్ట్ర అధ్యక్షులు, మహేంద్ర యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. ఈరోజు మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో జరిగిన సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేంద్ర పరిశ్రమలో మంచి వేతనం ఒప్పందాలు కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఘనత సిఐటియుకే ఉందని ఉద్యోగ భద్రత కార్మికుల రక్షణకు సిఐటియు నిరంతరం పాటుపడుతుందని అందుకు కార్మికులందరూ ఐక్యంగా సిఐటియును గెలిపించాలని రాబోయే వేతన ఒప్పందంలో కూడా సిఐటియు ఆధ్వర్యంలో జరిగితే మంచి వేతన ఒప్పందం సాధించడానికి అవకాశం ఉంటుందని కార్మికులు ఆలోచించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్మిక హక్కులకు ఉపయోగపడే గుండెకాయ లాంటి కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను కూడా జయప్రదం చేయాలని కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడితేనే హక్కులు కాపాడబడతాయని లేదంటే కార్మికులను కేంద్ర ప్రభుత్వం నట్టేట ముంచుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్, యూనియన్ నాయకులు నరేష్ ఉమామహేశ్వరరావు, కిరణ్, బాలరాజు మసి సతీష్, తదితరులు ఉన్నారు

# నందిగామ కు లైబ్రరీ మంజూరు చేయండి

**-జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యేతో కలిసి వినతి పత్రం ఇచ్చిన నందిగామ మండల నాయకులు**



నందిగామ సూర్య న్యూస్ 21
మండల కేంద్రమైన నందిగామలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నందిగామలో గ్రంథాలయ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చించేటి కృష్ణ గౌడ్, తడకల జంగయ్య స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు

# పదేళ్ల విధ్వంసానికి వందేళ్ల పరిష్కారం భూ..భారతి

-భూ భారతి తో రైతులకు అనేక ప్రయోజనాలు. -రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి.





ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని శాస్త్ర గార్డెన్స్ లో సోమవారం మధ్యాహ్నం గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, ప్రజా సంబంధాల వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో భూ భారతి చట్టం ని తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరుతో భూమలను కొల్లగొట్టిందన్నారు..ఇటువంటి భూ భారతి చట్టంతో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు ముదిరెడ్డి కోదండరెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ పి,నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్ ప్రతిమ సింగ్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, రెవెన్యూ ..పోలీస్ అధికారులు..సింగల్ విండో చైర్మన్ లు%%కాంగ్రేస్ పార్టీ నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమమైన,నాణ్యమైన విద్య

**-మండల విద్యాశాఖాధికారి ఎన్.అంజయ్య**

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21 ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమమైన విద్య అందిస్తూ అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య అన్నారు. సోమవారం గడియ గౌరారం గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఉపాధ్యాయులు ఆవాస గ్రామాలైన హరిజనాపురం, తుంగపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఘడియ గౌరారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నీరుడు అంజయ్య హాజరై విద్యార్థులను కలిశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించబడుతుందని ప్రైవేటుకు పాఠశాలకు దీటుగా మెరుగైన విద్య అందుతుందని, ఘడియ గౌరారం పాఠశాల లో గత విద్యాసంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 9.7 గ్రేడ్ తో చెట్టిమల్ల అంకిత విద్యార్థిని బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిందని వారు తెలియజేశారు. అందుకోసం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు తప్పనిసరిగా పంపించాలని సూచించారు.అదేవిధంగా గత 2 సంవత్సరాల నుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు చందన,మహమూద్, లక్ష్మి ,సాయివర్ధన్ లు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ ముందస్తు బడి బాట కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు బి వెంకటేశం,కె. కృష్ణారెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు బి.కృష్ణయ్య, వాణి కుమారి, భాగ్యలక్ష్మి, హేమ,శ్రీలత,సుమలత,సువర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మమ్మ, కె.శేషు,శ్రీనివాసులు,జ్యోతి, హైమా తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా తీదేడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21 చింతపల్లి మండలం,తీదేడు(వెంకటంపేట) గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.తీదేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యమానికి ముఖ్య అతిధులుగా చింతపల్లి మండల విద్యాధికారి అంజయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ఒక్కరూ చదువు కోవాలని,ప్రభుత్వ ఉపాధ్యాయులు నాణ్యతమైన బోధిస్తారు కనుక విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని కోరారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్, తీదేడు మాజీ సర్పంచ్ లు:కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మద్రు పాండురంగారావు, మొరుపోజు రాజేశ్వరి, ప్రత్యేక అధికారి శేఖర్, వాసుదేవ రెడ్డి, వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు పద్మ చారి,నాగేశ్వరరావు, శేషు,శ్రీరాములు,పెద్దన్న,అనంతరెడ్డి,రాంరెడ్డి,ఆనందబాబు,సుధాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,పద్మ,విష్ణుకాంత,శ్రీరములు,నర్సింహ,బక్కయ్య,,గ్రామ పెద్దలు కొరివి



యాదగిరి,బెక్కం సతీష్,షైక్ సిద్దిక్,దాసరి మరయ్య,శివర్ల శంకర్ యాదవ్,దాసరి ముత్తయ్య,గునమోని శ్రీనివాస్, చింతకుంట్ల రాకేష్,లింగయ్య కొండల్,కల్లు శ్రీను,సత్తయ్య,గంటల చంద్రయ్య,వివిధ గ్రామాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు




# సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-బీఆర్ఎస్ యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్**

మద్రిగూడ-సాయి సూర్య: వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారంఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్ పార్టీని మించిన రాజకీయ పార్టీ లేదనన్నారు .సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు



# బిఆర్ఎస్ రాజతోత్సవ సభను విజయవంతం చేయాలి

-పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు


-టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్

-గ్రామ గ్రామాన కుజార్, డీసీఎం, బస్సు




యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 21):. ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అధినేత కెసిఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల కు పరిపాలనపై అవగాహన లేకపోవడమే అభివృద్ధి కుంటుపడిందన్నారు. మళ్లి కేసిఆర్ పరిపాలన రావాలని కోరుకుంటున్నారని తెలియజేశారు. అందుకని పార్టీ కార్యకర్తలు అందరూ వరంగల్ లో సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేటి నుండి కూర్మాచల శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 21 చింతపల్లి మండల పరిధిలోని మొదల మల్లెపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కూర్మాచల సీతారామచంద్రస్వామి వార్షిక జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. 22న మంగళవారం గుటపై స్వామివారి కళ్యాణ మహోత్సవం 23న స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు 24న ముత్యాలమ్మ అమ్మవారిబోనాలు, సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాలు, 25న శ్రీ సీతారామచంద్ర మూర్తుల రథోత్సవ కార్యక్రమం భక్తులకు అన్నదాన కార్యక్రమం సాయంకాలం 6 గంటలకు కోలాట భక్త బృందం చే స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా ప్రముఖులు వివిధ పార్టీల ముఖ్య నాయకులు మండల అధికారులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై మీ యాదయ్య ఆధ్వర్యంలో తగిన బందోబస్తు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ దేవాలయాల అభివృద్ధికి ఎంతమంది దాతలు ముందుకు వచ్చి ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. నాలుగు రోజులు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు హాజరై స్వామి దీవెనలు ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు ఆలయ పూజారి పేర్కొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో 509వ ర్యాంక్ సాధించిన గిరిజన విద్యార్థి



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 21 చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపురి తండాకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబ విద్యార్థి అయిన కేతావత్ సునీత - లక్ష్మణ్ కుమారుడు కేతావత్ మురళీకృష్ణ ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ 2025లో 509వ ర్యాంకు సాధించాడు. ఈ విద్యార్థి 1 నుండి 10 వరకు మాల్ లోని సెయింట్ స్టీఫెన్ పాఠశాలలో అనంతరం హైదరాబాదులోని ఇంటర్ నారాయణ కళాశాల లో చదువుకొని జేఈఈ మెయిన్స్ లో సీట్ సాధించాడు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన ఆ విద్యార్థిని పలువురు తండా గిరిజనలు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేతావత్ మురళీకృష్ణ మరింత పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని ఆ తండా గిరిజనులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కష్టపడి చదివి చదివి ర్యాంకు సాధించిన విద్యార్థికి ఆ గ్రామ పంచాయతీ పెద్దలు శుభాకాంక్షలు తెలిపి విద్యార్థిని అభినందించారు. అభినందించిన వారిలో కేతావత్ కిషన్ నాయక్, గోపాల్ నాయక్, మల్లేష్ నాయక్ గోవర్ధన్ నాయక్ రవి నాయక్, ప్రవీణ్ నాయక్ రామచంద్రనాయక్ తదితరులుఉన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించిన ఏఓ రవికుమార్



గుడ్లూరు, మండల వ్యవసాయ అధికారి బి . రవికుమార్ అధ్యక్షతన సోమవారం గుండ్లపాలెం మరియు అమ్మవారిపాలెం రైతు సేవా కేంద్రం పరిదిలోని రైతు సోదరులు అందరికి ప్రత్యామ్నాయ పంటలు మరియు మట్టినమూనా పరీక్షల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వేసవిలో నీటి యద్దడిని తట్టుకొనే మరియు తక్కువ కాలపరిమితి పంటలైనటువంటి అపరాల సాగును చేయడం ఎంతైనా మంచిది. మట్టి నమూనా పరీక్షల వలన మీ పొలము యొక్క సారవంతం, పోషకాల స్తితి , పోషకాల లోపం తెలుసుకోవచ్చును. తదనుగుణంగా ఎరువులు అవసరం అయినంత వరకు మాత్రమే వాడి దిగుబడిని సాదించవచ్చును. దీనివలన అనవసరపు ఖర్చు తగ్గించబడి రైతుకు ఆదాయం మిగులుతుంది. కావున రైతు సోదరులు అందరు మట్టి పరీక్షలు చేయించుకోవాలసినదిగా మనవి. ఈ కార్యక్రమములో నాయకులు, రైతులు, గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పి. సుధా రాణి మరియు జి.హరి కృష్ణ పాల్గొన్నారు

# రజతోత్సవ వేడుకకు

# పోయి వద్దమా?

## గులాబీ పండుగ చూసి వద్దమా?-బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు సర్వం సిద్ధం



- -గులాబీ పండుగకు సిద్ధమైన కేడర్
- -రాష్ట్రమంతా ఏప్రిల్ 27న గులాబీ పండుగ
- -బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానం
- -గుప్పెడు మందితో మొదలై...
- పిడికి బిగించి పోరు సలిపిన పార్టీ
- -తెలంగాణనే ఊపిరిగా బతికిన పార్టీ
- -రజతోత్సవ వేడుకలకు సమాయత్తం













**సాయి సూర్య తెలంగాణ డెస్క్ (రాజేష్ గౌడ్):**
బీఆర్ఎస్ గులాబీ పండుగకు రెడీ అవుతోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. రజతోత్సవ మహా సభపై ఉద్యమాల ఖిల్లాలో సందడి నెలకొండి. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో రజతోత్సవ బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. 2001 ఏప్రిల్ 27న గుప్పెడు మందితో మొదలైన పార్టీ...యావత్ తెలంగాణ సమాజాన్ని ముందుకు నడిపింది. అంతేకాదు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించింది. వీరికి పార్టీ నడపడమే చేతకాదన్న..మాటలను, పార్టీ జనాల్లోకి వెళ్లకుండా సాగిన అరచకాలను పాతాలంలోకి తొక్కి పెట్టింది. పడి లేచిన తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతంగా సాగించింది. చెట్టు, నీరు, నేల, ఆకాశం, గూడెం, పల్లె, పట్నం, నగరం, రాజధాని అంతా చేను, చెలక, నేత, ధనిక, పేద, చిన్న పెద్ద, ముసలి తేడా లేకుండా జై తెలంగాణ అని నినదించేలా చేసింది. 2001 కేసీఆర్ అధ్యక్షతన ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర సమితి అంచెలంచెలుగా ఎదిగింది. పార్టీతో పాటే తెలంగాణ ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకెళ్లింది. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించి పెట్టింది. 14ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత 2014లో తెలంగాణ సిద్ధించే వరకు ఉద్యమ పార్టీగా ప్రస్థానం కొనసాగించింది. ఆ తర్వాత 2014 నుంచి 2023 వరకు పూర్తి రాజకీయ పార్టీగా అధికారం చెలాయించింది.


కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ప్రారంభించిన గులాబీ పార్టీ ఈ ఏప్రిల్ 27తో 25ఏళ్లు పూర్తి చేసుకోబోతోంది. ప్రతి ఏటా పార్టీ ఆవిర్భావ సభలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏ ఏడాదికి ఆ ఏడాది ప్రత్యేకంగా ఉంటుంది. పార్టీ ఆవిర్భావ సభ అంటే ఓ పండుగలా ఉంటుంది. సభా, సమావేశాలే కాదు...క్యాడర్, లీడర్లకు ఇచ్చే విందు కూడా కడుపునిండేలా ఉంటుంది. ఆ పార్టీ నిర్వహించే సభలు చూస్తే...వావ్ అనిపించేలా ఉంటాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి ఆవిర్భావ సభలు నిర్వహించడంలో తెలుగు దేశం పార్టీది ప్రత్యేకం. మహానాడు పేరుతో పచ్చ వర్ణంలో మెరిసిపోయేలా టీడీపీ నిర్వహించే సభ దేశంలోనే చర్చకు వచ్చేది. ఐతే తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత అంతా గులాబీమయం అయ్యింది. దేశంలో ఏ పార్టీ జరుపుకోలేని విధంగా ఆవిర్భావ వేడుక నిర్వహించుకుంటోంది. ఈ సారి కూడా ఎక్కడా తగ్గేది లేదంటోంది. ఈ నెల 27న 25 ఏళ్ల రజతోత్సవ వేడుక జరుపుకుంటున్న పార్టీ...2001లో తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రారంభమైంది. తెలంగాణ సాధించి...అధికారం చేపట్టిన పార్టీ...ఇక దేశ రాజకీయాలపై దృష్టి సారించింది. బంగారు తెలంగాణ వైపు పరుగులు పెట్టించిన ఆ పార్టీ...దేశాన్ని స్వర్ణమయం, సస్యశ్యామలం చేయాలని నిర్ణయించుకుంది. అందుకే భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుంది. 2022 అక్టోబర్ 5న భారత రాష్ట్ర సమితిగా మారింది. ఆ పేరుతోనే రాజకీయాలు చేస్తోంది. రజతోత్సవ సభ కోసం ఇప్పుడంతా గులాబీ క్యాడర్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాట పట్టింది. అన్ని జిల్లాల నుంచి రోడ్లన్నీ వరంగల్ వైపు గులాబీ మయం అవుతున్నాయి. ఏడాదిన్నరగా అధికారానికి దూరంగా ఉన్న పార్టీ ఏ నిర్ణయాలు తీసుకుంటోదనని ఆసక్తి నెలకొంది. మరోవైపు గులాబీ సారథి కే. చంద్రశేఖర్ రావు సభలో ఏ మాట్లాడనున్నారు. శ్రేణులు ఏం పిలుపునివ్వనున్నారని ఉత్కంఠగా మారింది.









# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ -రూ.కోటి రూపాయలతో బైపాస్ రోడ్డు నుంచి కస్తూర్బా హాస్టల్ వరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కొత్తూరు,సూర్య టుడే ఏప్రిల్ (ఏప్రిల్ 21) కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మున్సిపాలిటీలలో రోడ్లకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ.1కోటి రూపాయలతో బైపాస్ నుండి కస్తూర్బా హాస్టల్ వరకు సిసి రోడ్ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్ సోమ్లా నాయక్ తో కలిసి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అభివృద్ధి పనులు సకాలంలో పూర్తీ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ జగన్,జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపిటిసి బ్యాగరీ యాదయ్య, ఇందూరి శ్రీనివాస్,యువ నాయకుడు నవీన్ చారి,శివ గౌడ్,ఆనంద్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యుడు గోవింద్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకమర్రి నరసింహ,చింత సాయి తేజేశ్వర్,పాశం కృష్ణ,గాలిగాని యాదయ్య,తుప్పర బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కష్టకాలంలో ఉన్న కుటుంబాలను ‘బాధ్యత”గా ఆదుకోవడం మా కర్తవ్యం.

### -రాష్ట్ర వైసీపీ కార్యదర్శి గిరిజాల బాబు.

కడియం, :
కడియం మండలం కడియపులంక (బుర్రిలంక)లో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన పి కొండారత్నం, ఎం త్రీవేణి కుటుంబాలను బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు పరామర్శించి, అన్ని విధాలుగా అండగా ఉంటామంటూ ధైర్యాన్నిచ్చి బాధ్యతా సేవా సంస్థ ద్వారా నిత్యావసర వస్తువులు, బియ్యం, దుప్పట్లు, నూతన వస్త్రాలు, పప్పుదినుసులు, వంట సామగ్రి, నగదును స్థానిక నాయకులు ద్వారా బాధితులకు అందజేశారు. బాధితులకు తిరుమల శెట్టి వాసు 10వేలు, కొత్తపల్లి శివాజీ 5వేలు, ఉట్టికూటి శైలజా 4వేలు, సర్కార్ బాషా 1000, నగదును ఆర్థిక సాయం అందించారు. బాబు మాట్లాడుతూ వీరికి పూర్తి ఆస్తి నష్టం వాటిల్లిందని ప్రభుత్వపరంగా వీరికి అందవలసిన సహాయ సహకారాలు అధికారులు అందజేయాలని పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వీరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి శ్రీనివాసు, ఈలీ గోపాలం, ఆరేటి వెంకట్రావు, గాదా సాయి, ముత్యం జగదీష్, పున్నమ రాజు వీర్రాజు, రత్నం కృష్ణ, తానికి యేసు, తూమాటి పార్ధు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



# మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

హైదరాబాద్,ఏప్రిల్21 ):
నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ- చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్ని-కై-న కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు- వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు- వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ- చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టు-కుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి.మజ్లిస్ పార్టీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ- చేయడం లేదో చెప్పాలి. ఎవరిని గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేటర్‌లను పిలిచి ఓటు- వేయొద్దని ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు- వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ- చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ- చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ- పడుతాయి. ఇప్పటికే హైదారాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# శంకర్ విలాస్ బ్రిడ్జి ఆధునీకరణ

గుంటూరుఏప్రిల్21 గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోవడంతో శంకర్ విలాస్ బ్రిడ్జిని ఆధునీకరణ చేయబోతున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.1958లో కట్టిన శంకర్ విలాస్ బ్రిడ్జి శిథిలావస్థకు వచ్చిందని అన్నారు. నందివెలుగు బ్రిడ్జి అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం 2014లో మంజూరు చేసిందని గుర్తుచేశారు. సోమవారం శంకర్ విలాస్ పై వంతెన కోసం భవనాలు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం పంపిణీ చేశారు. గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. కేవలం 6 నెలల వ్యవధిలో శంకర్ విలాస్ బ్రిడ్జి అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. బ్రిడ్జిపై కొంతమంది అపోహలు కలిగిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఎవరూ అలాంటి అపోహలు నమ్మకుండా వాస్తవాలు ఆలోచించాలని అన్నారు. నష్టపోయిన యజమానులకు సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని తెలిపారు. ముందుగా ఆర్యూబీ కట్టాలంటే మళ్లీ మొదటి నుంచి చేయాలని.. అప్పుడు ఆర్వోబి ఆగిపోతుందన్నారు. భవిష్యత్తులో ఆర్వోబీ కావాలంటే అప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా నిర్మించుకోవచ్చని సూచించారు. బ్రిడ్జి పొడవు పెంచితే వ్యాపారాలు దెబ్బతింటాయని అన్నారు. కూటమి నాయకులు సొంత లాభం కోసం పని చేయడం లేదని.. ప్రజల అభివృద్ధి తమకు లక్ష్యమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శంకర్ విలాస్ పై వంతెన డిమాండ్ చాలా ఏళ్ల నుంచి ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. ఎట్టకేలకు పై వంతెన నిర్మాణం సాకారం కానుందని అన్నారు. ఈ సమయంలో కొందరు అడ్డంకులు సృష్టించడం సరికాదని చెప్పారు. వ్యాపారులను రెచ్చగొట్టేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారి విషయంలో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. రెండేళ్ల లోపు పై వంతెన నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. ప్రజలకు ఉపయోగపడే వంతెనను అడ్డుకోవడం మంచిది కాదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. కోర్టుకు వెళ్లిన వారు కూడా వంతెన నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. లక్షల మందికి ఉపయోగపడే పని జరుగుతున్నప్పుడు వ్యాపారులు సహకరించాలని అన్నారు. పెద్ద ప్రాజెక్టు వచ్చినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు తప్పవని అన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రయోజనం దృష్ట్యా పై వంతెనకు సహకరించాలని కోరారు. వంతెన నిర్మాణానికి ముందే పరిహారం, టీ-డీఆర్ బాండ్లు ఇస్తున్నామని తెలిపారు. కోర్టు కేసులు ఉపసంహరించుకోవాలని వ్యాపారాలకు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# ఏఐతో భారీ నిరుద్యోగం తప్పదు: గేట్స్, ఒబామా

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మానవ జీవితంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్న తరుణంలో, దాని వల్ల ఉద్యోగ భద్రతకు ఏర్పడబోయే ముప్పుపై ప్రపంచ దిగ్గజాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏఐ ప్రభావంపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఏఐ లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, ఇది గత వందేళ్లలో ప్రపంచం చూడని అతిపెద్ద మార్పు కానుందని వారు స్పష్టం చేశారు.
బిల్ గేట్స్ మాట్లాడుతూ, ప్రస్తుతం అరుదుగా లభించే మేధస్సు (ఉదాహరణకు గొప్ప వైద్యులు, ఉపాధ్యాయుల నైపుణ్యం) ఏఐ సహాయంతో రాబోయే దశాబ్ద కాలంలో ఉచితంగా, సర్వసాధారణంగా అందుబాటులోకి వస్తుందన్నారు. "ఇది వైద్య సలహాలు, ట్యూటరింగ్ వంటి అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. అయితే, ఇది ఉద్యోగాల స్వరూపాన్ని, పని విధానాలను పూర్తిగా మార్చివేస్తుంది. వారానికి రెండు, మూడు రోజులు పనిచేస్తే సరిపోతుందేమో" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఏఐ ఆవిష్కరణలను ముందుకు తీసుకెళుతుందని అంగీకరిస్తూనే, దానివల్ల కలిగే మార్పులు కొంత భయానకంగా ఉన్నాయని గేట్స్ వ్యాఖ్యానించారు.
మరోవైపు, బరాక్ ఒబామా మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత గతంలోని అన్ని టెక్నాలజీ మార్పుల కంటే వేగంగా, మరింత ప్రభావవంతంగా ఉండబోతోందని హెచ్చరించారు. "ఇది కేవలం తయారీ రంగంలోని ఆటోమేషన్ లాంటిది కాదు. ఉన్నత స్థాయి మేధోపరమైన పనులను కూడా ఏఐ చేయగలదు. ఇప్పటికే చాలా మంది సాఫ్ట్‌వేర్ డెవలపర్ల కంటే మెరుగ్గా ఏఐ కోడింగ్ చేయగలుగుతోంది. సిలికాన్ వ్యాలీలో మంచి జీతాలతో ఉన్న ఉద్యోగాలు కూడా ప్రమాదంలో పడతాయి" అని ఒబామా వివరించారు. అత్యున్నత నైపుణ్యం గల నిపుణులు ఏఐని తమ పనిని మెరుగుపరుచుకోవడానికి ఉపయోగిస్తారని, కానీ సాధారణ స్థాయి ఉద్యోగాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఒబామా అన్నారు. "కేవలం కార్మికులు, ఫ్యాక్టరీ ఉద్యోగులే కాదు, ఇప్పుడు అందరూ 'ఉద్యోగం ఎలా సంపాదించాలి? కుటుంబాన్ని పోషించుకోవడానికి ఆదాయం ఎలా పొందాలి?' అని ఆలోచించాల్సిన పరిస్థితి వస్తుంది. మనం ఎంతో ఉత్పత్తి చేస్తున్నప్పుడు, దాన్ని ఎలా పంపిణీ చేయాలి? జీవితంలో మన పరమార్థం ఏమిటి? అనే ప్రశ్నలను మనమందరం ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఒబామా నొక్కిచెప్పారు.

# ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ:

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మిస్తున్నామని, ఇది పర్యావరణ హితం, ఇంధన సామర్థ్యం, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీకి కేంద్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ నిర్మిస్తున్న 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్టును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా 55 కిలోమీటర్ల మేర అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి టోక్యో, ఒసాకా నగరాల అనుభవాలు స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు.
మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే తనదైన ముద్ర వేసిందని, ఇప్పుడు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ మాట్లాడుతూ, యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని ఏర్పాటు చేశామని, ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను పెంచుతుందని అన్నారు.
ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ద్వారా రాష్ట్ర సాంస్కృతిక వైభవం, పర్యాటక ఆకర్షణలు, పారిశ్రామిక ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. ఈ వేదిక ద్వారా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

## -8మంది మావోయిస్టుల మృతి

రాంచీ,ఏప్రిల్21 :
జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్క్వాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

# అంబేడ్కర్ అందరివాడు...

అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగాతీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు. అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్ అన్నారు.

# డిఎస్సీ వయోపరిమితిపెంచాలి: రామకృష్ణ

అమరావతి,ఏప్రిల్21
మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ లేఖ రాశారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయటం హర్షణీయమని లేఖలో పేర్కొన్నారు. 2018 తదుపరి ఇప్పుడు మెగా డీఎస్సీ విడుదల చేయటంతో అభ్యర్థులు వయోపరిమితి గురించి ఆందోళన చెందుతున్నారని.. మెగా డీఎస్సీలో అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచుతూ తగు చర్యలు చేపట్టాలని కోరారు. మెగా డీఎస్సీ ప్రక్రియను వేగంగా నిర్వహించాలన్నారు.

# తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం

మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటు-ంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు- రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటు-ంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలని అన్నారు.

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# శ్రీ రామదూత స్వామి ఆశ్రమం వద్ద చలివేంద్రం ప్రారంభం

**వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేసిన ఆశ్రమ నిర్వాహకులు హనుమంతురావు**

గుడ్లూరు, :
శ్రీ రామదూత స్వామి ఆశ్రమం వద్ద హైవే పై వెళ్ళే వాహన దారుల సౌకర్యార్థం ముఖ్యంగా లారీ డ్రైవర్ల కొరకు చలివేద్రం ప్రారంభించారు. ఆశ్రమ నిర్వాహకులు హనుమంతరావు చౌదరి చేతుల మీదుగా ప్రారంభించబడింది . వారు లారీ డ్రైవర్లకు , ఇతర వాహనాల్లో వెళ్ళే వారికి మజ్జిగ పంపిణీ చేశారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వారి సౌకర్యార్థం ఈ చలివేంద్రం 3 నెలలు నిర్వహిస్తామన్నారు.